RNI-TELTEL/2017/72695

2 ఆగస్టు 2023

# శుభ తెలంగాణ

బుధవారం | మేడ్చల్

సంపుటి : 6, సంచిక :148

ఎడిటర్: ఎన్ సీ శేఖర్

వెల: 4 రూ/.

Website: www.subhatelangana.in

Published From Medchal, Circulated at Jagtial, Jangaon, Jayashankar, Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri, Bhuvanagiri.

## వైనాట్ 175 అంటున్న వ్యక్తికి ప్రజల్లో తిరగడానికి భయమెందుకు?



హైదరాబాద్(శుభ తెలంగాణ): ఏపీ ముఖ్యమంత్రి జగన్ పై టీడీపీ సీనియర్ నేత అయ్యన్నపాత్రుడు మండిపడ్డారు. వచ్చే ఎన్నికల్లో 175 స్థానాలు గెలుస్తామంటూ గొప్పలు చెప్పుకుంటున్న వ్యక్తి... ప్రజల్లో తిరిగేందుకు ఎందుకు భయపడుతున్నారని ఎద్దేవా చేశారు. గోదావరి నదికి వరదలు వస్తుంటే ప్రజలను పరామర్శించేవారే లేరని విమర్శించారు. విశాఖను వైసీపీ రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి నాశనం చేశారని... ప్రజల నుంచి రూ. 45 వేల కోట్ల విలువైన భూములను బలవంతంగా లాక్కున్నారని ఆరోపించారు. భూదోపిడీపై విజయసాయి చర్చకు వస్తారా? అని సవాల్ విసిరారు. జగన్ జైలుకు వెళ్తే రాష్ట్ర అప్పులను ఎవరు తీరుస్తారని ప్రశ్నించారు. రాష్ట్ర భవిష్యత్తు కోసం జగన్ ను గద్దె దించాల్సిందేనని చెప్పారు. తండ్రీకొడుకులు పెద్దిరెడ్డి, మిథున్ రెడ్డిలు రాష్ట్రంలోని గనులను దోచుకుంటున్నారని దుయ్యబట్టారు.

## కూరగాయల మార్కెట్‌లో రాహుల్ గాంధీ..

వ్యాపారులతో మాట్లాడిన కాంగ్రెస్ నేత..

ఢిల్లీలోని ఆజాద్‌పూర్ మండీకు వెళ్లిన రాహుల్

మండీలో కలియదిరిగి.. కూరగాయలు, పండ్ల వ్యాపారులతో ముచ్చట

ధరలు, వాళ్ల కష్టనష్టాల గురించి ఆరా

వివరాలు 2లో..



## మంత్రి కేటీఆర్‌కు సుఖేశ్ చంద్రశేఖర్ లీగల్ నోటీసులు!



- తనను కించపరిచేలా వ్యాఖ్యలు చేశారంటూ నోటీసులు
- తనపై చేసిన వ్యాఖ్యలను వారంలో ఉపసంహరించుకోవాలన్న సుఖేశ్
- లేదంటే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరిక

వివరాలు 2లో..



## జేసీ ప్రభాకర్ రెడ్డికి తెలంగాణ హైకోర్టు నోటీసులు

- బీఎస్3 వాహనాలను బీఎస్4గా మార్చి తప్పుడు రిజిస్ట్రేషన్లతో నడుపుతున్నారని అభియోగం
- జేసీ ప్రభాకర్ రెడ్డిపై హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసిన తాడిపత్రి ఎమ్మెల్యే
- ప్రభాకర్ రెడ్డి సహా పలువురికి నోటీసులు జారీ చేసిన హైకోర్టు

వివరాలు 2లో..

## మహారాష్ట్ర కవికి భారతరత్న ఇవ్వాలి

నిన్న మహారాష్ట్రలో పర్యటించిన కేసీఆర్

అన్నాభావు 103వ జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న కేసీఆర్

అన్నాభావు గొప్పతనాన్ని మన దేశం గుర్తించలేదని ఆవేదన

వివరాలు 2లో..



# ఆర్టీసీ ప్రభుత్వంలో విలీనం కార్మికుల విజయం

- ఆర్టీసీ సమ్మెను అణచివేయాలని చూసిన కేసీఆర్ అహం దిగింది.
- ఇది ఎన్నికల సమయం కాబట్టి కేసీఆర్ దిగి వచ్చాడు.
- కేసీఆర్ ది అందితే జుట్టు లేకుంటే కాళ్ళు పట్టుకునే విధానం.
- అనాథల మీద కేసీఆర్ ది మొసలి కన్నీరు.
- ఈ అసెంబ్లీ సమావేశాల్లోనే అనాథల సంరక్షణ చట్టం తీసుకురావాలి.
- ఇప్పటికీ మంత్రి వర్గ ఉప సంఘం నియామకం జరిగి సిఫారసులు చేసిన మళ్ళీ మంత్రి వర్గ ఉప సంఘం ఎందుకు నియమిస్తున్నారు ?
- దళితుల దగ్గర లాక్కున్న భూములను తిరిగి ఇవ్వాలి. లేదా భూమికి బదులు భూములు ఇవ్వాలి.
- పారిశుద్ధ్య కార్మికులను వెంటనే ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి.
- అన్ని విభాగాలు ఉద్యోగులను క్రమబద్ధీకరణ చేస్తుంటే పారిశుద్ధ్య కార్మికులను ఎందుకు చేయడం లేదు? ఇది వివక్షత కదా..



హైదరాబాద్(శుభ తెలంగాణ):

➪టీఎస్ ఆర్టీసీ ని ప్రభుత్వం లో విలీనం చేయడం ఎమ్మార్పీఎస్ స్వాగతిస్తున్నాము.

➪ఇది కార్మికుల విజయం కేసీఆర్ ది అందితే జుట్టు,లేదా కాళ్ళు పట్టుకునే నైజం

➪కార్మికులను ఏడ్పించే విదంగా చేసి ,కాళ్ళు, తలలు పట్టుకునే విదంగా చేసిండు.

➪ఆర్టీసీ కి మద్దతు ఇచ్చే వారిని హేళన చేసిండు. ఆర్టీసీ ని ఇక మీదట ఉండదు.సమ్మె కాదు, ఆర్టీసీ ముగుస్తుంది.

➪హుజూర్ నగర్ లో హేళన చేసి, ఇప్పుడు ఎన్నికలు ఉన్నాయి. అందుకే ప్రభుత్వం లో విలీనం చేస్తున్నారు.

➪సమ్మె జరుగుతున్న కాలంలోనే ఉదాహరణ , ఆంధ్రప్రదేశ్ లో ఆర్టీసీ ని ప్రభుత్వం లో విలీనం చేసింది

➪ఆర్టీసీ ఏపీలో అప్పులతో ఉంది.తెలంగాణ లో అలా లేదు.

➪చలో హైదరాబాద్ ఆర్టీసీ పిలుపునిస్తే మద్దతు ఇచ్చిన వారిని హేళన చేసిండు.

➪తాత్కాలికంగా ఆర్టీసీ సమ్మె విరమిస్తే, విజయం మీదే అని ఆరోజు చెప్పాను.

➪ఆర్టీసీ సమ్మెలో రక్తం కారింది.ఆర్టీసీ కార్మికుల అమరులైన వారికి అంకితం.

➪ఎన్నికల కోసం తీసుకున్న నిర్ణయం అయిన ఆర్టీసీ కార్మికుల విజయం

➪తల్లిదండ్రులు లేని వారిని ప్రభుత్వం బిడ్డలే కానీ వెంటనే అమలు చేయాలి.

➪అనాథ బిడ్డలే అని జూన్ 23 2015లో ప్రకటించారు.

➪8సంవత్సరాలు లెట్ అయ్యింది.

**2015లో**

➪క్యాబినెట్ లో ప్రకటించిన ఇప్పటి వరకు అమలు చెయలేదు.

వివరాలు 2లో..

## మోదీ ప్రభుత్వంపై అవిశ్వాసం తీర్మానం.. లోక్ సభలో చర్చకు తేదీల ఖరారు

ఆగస్ట్ 8 నుంచి మూడు రోజుల పాటు అవిశ్వాస తీర్మానంపై చర్చ

10వ తేదీన ప్రసంగించనున్న మోదీ

లోక్ సభలో ఎన్డీయేకు పూర్తి మెజార్టీ



హైదరాబాద్(శుభ తెలంగాణ): మణిపూర్ హింసపై ప్రధాని మోదీ పార్లమెంటులో ప్రకటన చేయాలని విపక్షాలు పట్టుబడుతున్న సంగతి తెలిసిందే. దీనిపై కేంద్ర హోం మంత్రి అమిత్ షా ప్రకటన చేస్తారని కేంద్ర ప్రభుత్వం చెప్పినప్పటికీ విపక్ష సభ్యులు ఏమాత్రం తగ్గలేదు. మోదీనే స్పందించాలని డిమాండ్ చేస్తున్నా యి. ఈ క్రమంలో విపక్షాలు అవిశ్వాస తీర్మానాన్ని ఇచ్చాయి.

వివరాలు 2లో..

## మాట ఇవ్వడం... మర్చిపోవడం కల్వకుంట్ల కుటుంబానికే సాధ్యం

హామీలకే పరిమితం... ఆచరణ శూన్యం

రాష్ట్ర ప్రభుత్వం ముంపుకి గురైన ప్రాంతాలను విస్మరించింది

రానున్న ఎన్నికల్లో ప్రజలు సరైన గుణపాఠం చెబుతారు

కొత్తగూడెం పర్యటనలో పొంగులేటి శ్రీనివాస రెడ్డి

వివరాలు 2లో..



## ఢిల్లీకి సంబంధించి ఏ చట్టాన్నైనా రూపొందించే అధికారం పార్లమెంటుకు ఉంది

- ఢిల్లీ ఆర్డినెన్స్ బిల్లును లోక్ సభలో ప్రవేశ పెట్టిన అమిత్ షా
- బిల్లును తీవ్రంగా వ్యతిరేకిస్తున్న విపక్షాలు
- రాజకీయ దురుద్దేశాలతోనే బిల్లును విపక్షాలు అడ్డుకుంటున్నాయన్న అమిత్ షా

వివరాలు 2లో..



## రాయపాటి నివాసం సహా తొమ్మిదిచోట్ల ఈడీ సోదాలు



- ట్రాన్స్‌స్ట్రాయ్ డైరెక్టర్ల ఇళ్లలోను ఈడీ బృందాల సోదా
- 13 బ్యాంకుల నుండి రూ.9 వేల కోట్లకు పైగా రుణాలు
- సీబీఐ ఎఫ్ఐఆర్ ఆధారంగా ఈడీ మనీలాండరింగ్ కేసు నమోదు

వివరాలు 2లో..

## విశాఖలో ఇనార్బిట్ మాల్ నిర్మాణానికి భూమిపూజ చేసిన వైఎస్ జగన్

విశాఖలో ఈ ప్రాజెక్ట్ ఒక ఆణిముత్యంగా నిలిచిపోతుందన్న సీఎం

రహేజా గ్రూప్‌కు ఒక్క ఫోన్ కాల్ దూరంలో అందుబాటులో ఉంటామని హామీ

ఈ మాల్ రాకతో విశాఖ రూపురేఖలు మారుతాయన్న జగన్

వేలాది మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయన్న సీఎం



హైదరాబాద్(శుభ తెలంగాణ): ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ విశాఖలోని కైలాసపురం వద్ద ఇనార్బిట్ మాల్ నిర్మాణానికి భూమి పూజ చేశారు. రూ.600 కోట్లతో 13 ఎకరాల స్థలంలో ఈ మాల్‌ను రహేజా గ్రూప్ నిర్మిస్తోంది. ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ... విశాఖలో ఈ ప్రాజెక్టు ఒక ఆణిముత్యంగా నిలిచిపోతుందన్నారు. ఫైవ్ స్టార్ హోటల్ నిర్మించాలని కూడా రహేజా గ్రూప్ ఆసక్తితో ఉందన్నారు. రహేజా గ్రూప్‌కు అన్ని విధాలుగా అండగా ఉంటామని, వారికి ఒక్క ఫోన్

వివరాలు 2లో..

## నేను ఎవరికి వ్యతిరేఖం కాదు

పెండింగ్ బిల్లులపై గవర్నర్ కీలక వ్యాఖ్యలు..!



హైదరాబాద్(శుభ తెలంగాణ): తెలంగాణలో పెండింగ్ బిల్లుల వ్యవహా రంపై గవర్నర్ తమిళిసై సౌందరరాజన్, రాష్ట్ర ప్రభుత్వానికి మధ్య గత కొద్దిరోజులుగా విభేదాలు కొనసాగుతునే ఉన్నాయి. పలు బిల్లులను గవర్నర్ పాస్ చేయలేదని తెలంగాణ సర్కార్ ఏకంగా సుప్రీంకోర్టును కూడా ఆశ్రయించింది. మొత్తం 10 బిల్లులకు గాను.. గవర్నర్ కేవలం మూడు బిల్లులకు మాత్రమే ఆమోదం తెలిపారు. రెండు బిల్లులను రాష్ట్రపతి ఆమోదం కోసం పంపగా..

వివరాలు 2లో..

## జగన్ పై దాడి కేసు విజయవాడ నుండి విశాఖ కోర్టుకు బదిలీ

- ఇకముందు విశాఖ ఎన్ఐఏ కోర్టులో విచారణ జరుగుతుందని వెల్లడించిన న్యాయమూర్తి
- 80 శాతం వాదనలు పూర్తయ్యాక బదిలీ సరికాదన్న శ్రీనివాస్ తరపు లాయర్
- తదుపరి విచారణ ఆగస్ట్ 8కి వాయిదా



వివరాలు 2లో..

# ఆర్టీసీ ప్రభుత్వంలో విలీనం కార్మికుల విజయం

- ఇప్పుడు కూడా ప్రకటించారు, అమలు జరుగుతుందా అని ప్రశ్నించారు.
- అనాథల పట్ల గతంలో ప్రకటించిన విదంగా ఇప్పుడు, కెసిఆర్ ది ముసలి కన్నీరు.
- అనాథ పిల్లల కోసం ఒక రెసిడెన్షియల్ లేదు.స్మార్ట్ కార్డు ప్రకటన చేశారు ఎందుకు లేదు.
- రాష్ట్రంలో అనాథ ఆశ్రమాలను ప్రభుత్వం తీసుకుంటుందని చెప్పారు.ఎందుకు తీసుకోలేదు.
- ఇచ్చిన హామీ ఇవ్వనందుకు
- ఏడు సంవత్సరాలు ఏడు నెలల ఏడు రోజుల పేరుతో దీక్ష చేసినం
- అనాథల పట్ల ఇచ్చిన హామీ నెరవేరలేదు.
- అందుకే దీక్ష చేసాము.
- అసెంబ్లీ సమావేశాలలో అనాథల బిల్లు పెట్టాలి.
- త్వరలో మంత్రులను కలుస్తాము.
- ప్రభుత్వము స్పందించకుంటే ప్రగతి భవన్ ముట్టడికైన, అసెంబ్లీ ముట్టడికైనా వెనుకాడబొం..



- కెసిఆర్ కు విజ్ఞప్తి చేస్తున్నాము.దళితులకు గతంలో ఇచ్చిన హామీల్లో భాగంగా 3ఎకరాల భూములు ఇవ్వడం లేదు.
- గతంలో ఇచ్చిన భూములను తీసుకోవద్దు.ఇప్పటికీ తీసుకున్న భూములు వినియోగం లేకపోతే తిరిగి ఇచ్చేయాలి.
- వినియోగించుకుంటే భూమికి బదులు భూములు ఇవ్వాలి.
- దేశంలో ఉన్న అత్యంత మానవీయత కలిగిన కార్మికులు గ్రామ పంచాయితీ ,
- మున్సిపల్ కార్మికులు.
- వారిని ప్రభుత్వ ఉద్యోగులగా తీసుకోవాలి.వారిని పర్మెంట్ చేయాలని డిమాండ్ చేస్తున్నాము.
- వివిధ శాఖలలో పని చేస్తున్న ఔట్సోర్సింగ్
- ఉద్యోగులను ప్రభుత్వంలో తీసుకుంటున్నారు.
- ప్రభుత్వ శాఖలో పని చేస్తున్న గ్రామ పంచాయితీ, మున్సిపల్, కార్పొరేషన్ దళితులు చేస్తున్నందుకు వారిని తీసుకోవడం లేదు.
- పారిశుద్ధ్య కార్మికులను తక్షణమే ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి.
- ఈ కార్యక్రమంలో MSP రాష్ట్ర అధ్యక్షులు తీగల ప్రదీప్ గౌడ్, జాతీయ నాయకులు వేల్పుల సూరన్న, మంద రాజు మాదిగ, గంగరపు శ్రీనివాస్, కల్లేపల్లి ప్రణయ్ దీప్,MRPS రాష్ట్ర అధికార ప్రతినిధి బుర్రి సతీష్ మాదిగ, జన్ను దినేష్ మాదిగ, ఏకు శంకర్ మాదిగ, గద్దల సుకుమార్ మాదిగ , కట్ల రాజశేఖర్, అంకిళ్ల రాజు మాదిగ, బొడ్డు శాంతి సాగర్, గోలి సుధాకర్, బాబు, శివ పాల్గొన్నారు.

# నేను ఎవరికి వ్యతిరేఖం కాదు

- మొదటి పేజి తరువాయి

మరో రెండు బిల్లులపై రాష్ట్ర ప్రభుత్వాన్ని వివరణ అడిగారు.. మిగిలిన మూడు బిల్లుల్లో ఒక బిల్లును గవర్నర్ తమిళిసై తిరస్కరించింది. మరో రెండు బిల్లులపై అదనపు వివరణ కోసం తిరిగి తెలంగాణ సర్కార్ కే పంపించారు. దీంతో గవర్నర్ తీరుపై ప్రభుత్వం నుంచి తీవ్ర వ్యతిరేకత వచ్చింది. అయితే, ఈ క్రమంలో తాజాగా పెండింగ్ బిల్లులపై గవర్నర్ మరోసారి కీలక వ్యాఖ్యలు చేశారు. తాను ఎవరికి వ్యతిరేఖం కాదు అని ఆమె అన్నారు. తెలంగాణ ప్రభుత్వం నుంచి వచ్చిన బిల్లులను వెనక్కి పంపడంపై నా అభ్యంతరాలను క్లియర్ గా తెలిపాను అన్నారు. వెనక్కి పంపిన బిల్లులపై స్పీకర్ కు వివరాలు కావాలని అడిగాను.. మూడు బిల్లులకు నేను, ఆమోదం తెలిపాను అని గవర్నర్ అన్నారు. తెలంగాణ ప్రజలతోనే నేను ఉన్నాను అని గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ వెల్లడించారు. అకాల వర్షాల వల్ల తెలంగాణ ప్రజలు ఇబ్బందులు బాధకలిగించాయి. వరదల్లో చిక్కుకున్న ప్రజలను చూస్తుంటే బాధేస్తోంది అని గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ అన్నారు. ప్రభుత్వం మరింత మెరుగ్గా ప్రజలకు రక్షణగా ఉండాల్సింది. ప్రజాప్రతినిధులు ప్రజలకు అండగా ఉండాలి– రిమోట్ ఏరియా ప్రజలు చాలా సఫర్ అవుతున్నారు అని ఆమె పేర్కొన్నారు. వర్షాలపై కొన్ని రాజకీయ పార్టీలు నాకు మెమోరాండం ఇచ్చాయి.. హైదరాబాద్ జల్పల్లి ఏరియా వర్షాలు వల్ల పూర్తిగా ఎఫెక్ట్ అయింది.. నీట మునిగిన ప్రజలకు ప్రభుత్వం అండగా ఉండాలి.. నేను ప్రభుత్వాన్ని నివేదిక అడిగాను– రాగానే కేంద్రానికి పంపుతా.. ఫ్లడ్ ఎఫెక్ట్ అయిన ప్రాంతాల్లో నేను త్వరలో పర్యటిస్తాను అని గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ అన్నారు.

# మహారాష్ట్ర కవికి భారతరత్న ఇవ్వాలి

**హైదరాబాద్** :తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ ఈరోజు మహారాష్ట్ర పర్యటనకు వెళ్లిన సంగతి తెలిసిందే. తన పర్యటనలో భాగంగా మహారాష్ట్రలోని వాటేగావ్ లో నిర్వహించిన అన్నాభావు (అన్నాభావు సాఠే) 103వ జయంతి ఉత్సవాల్లో ఆయన పాల్గొన్నారు. ఆయన విగ్రహానికి పూలమాల వేసి, నివాళి అర్పించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ బహిరంగసభలో ఆయన ప్రసంగిస్తూ... అన్నాభావు గొప్ప వ్యక్తి అని కొనియాడారు. ఆయనకు భారతరత్న ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ ప్రతిపాదనకు తెలంగాణ ప్రభుత్వం కూడా మద్దతు ఇస్తుందని చెప్పారు. ఆయన గొప్పతనాన్ని రష్యా గుర్తించింది కానీ... మన దేశం గుర్తించలేదని కేసీఆర్ అన్నారు. రష్యాలోని లైబ్రరీలో అన్నాభావు విగ్రహాన్ని ప్రతిష్ఠించారని చెప్పారు. వంచిత, పీడిత ప్రజల తరపున అన్నాభావు నిలిచారని కొనియాడారు. అన్నాభావు రచనలు మరాఠీలోనే ఉన్నాయని... వాటిని ఇతర భాషల్లోకి కూడా అనువదించాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఆయన రచనలు ఏ ఒక్క సామాజికవర్గానికో పరిమితం కాదని... అవి అందరికీ సంబంధించినవని అన్నారు. మహారాష్ట్ర రాజకీయాల్లో మాతంగ్ సామాజికవర్గానికి సముచిత స్థానం లభించలేదని... బీఆర్ఎస్ పార్టీ తరపున వారికి సముచిత స్థానాన్ని కల్పిస్తామని చెప్పారు.

# మాట ఇవ్వడం... మర్చిపోవడం కల్వకుంట్ల కుటుంబానికే సాధ్యం

కొత్తగూడెం : మాట ఇవ్వడం... మర్చిపోవడం కల్వకుంట్ల కుటుంబానికే సాధ్యమని, తప్పుడు హామీలతో జనాన్ని మెప్పించడం తప్ప ఏ పని కార్యచరణ దాల్చలేదని తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ కో ఛైర్మన్, ఎన్నికల కమిటీ సభ్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలంగాణ ప్రభుత్వం పై ఆగ్రహం వ్యక్తం చేశారు. కొత్తగూడెం పర్యటనలో భాగంగా క్యాంపు కార్యాలయ ప్రారంభోత్సవంలో ఆయన విలేఖరులతో మాట్లాడారు. తొలుత ప్రచార కమిటీ కో ఛైర్మన్ గా నియమితులైన తరువాత తొలిసారిగా కొత్తగూడెం నియోజకవర్గానికి విచ్చేసిన సందర్భంగా పాతబస్తీ సెంటర్ నుంచి కొత్తగూడెం క్లబ్ వరకు పొంగులేటి అభిమానులు భారీ బైక్ ర్యాలీని నిర్వహించారు. జై కాంగ్రెస్ జై పొంగులేటి నినాదాలతో ఆ ప్రాంతమంతా హోరెత్తింది. ఈ సందర్భంగా కొత్తగూడెం క్లబ్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వివిధ పార్టీల నుంచి సుమారు వందకు పైగా కుటుంబాలను కాంగ్రెస్ పార్టీలోకి కండువా కప్పి ఆహ్వానించారు. అదేవిధంగా చుంచుపల్లి మండలం విద్యానగర్ లో ఏర్పాటు చేసిన పొంగులేటి శీనన్న క్యాంపు కార్యాలయాన్ని భద్రాద్రి కొత్తగూడెం డీసీసీ అధ్యక్షులు, భద్రాచలం ఎమ్మెల్యే పోదెం వీరయ్యతో కలిసి ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పొంగులేటి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముంపుకి గురైన ప్రాంతాలను విస్మరించిందని, గడిచిన కొన్ని రోజుల క్రితం కురిసిన భారీ వర్షాలకు రాష్ట్రంలోని అనేక ప్రాంతాలు ముంపు కి గురై వేలాది కుటుంబాలు రోడ్డున పడ్డాయని రాష్ట్ర ప్రభుత్వం వారి పట్ల నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందని విమర్శించారు.



గోదావరి, కృష్ణ పరివాహక ప్రాంతాలలో వరద ఉధృతికి అనేక ప్రాంతాలు ముంపుకి గురయ్యాయన్నారు. తెలంగాణ ఏర్పడితే ముంపుకి గురయ్యే ప్రాంతాలన్నిటికి శాశ్వత పరిష్కారం దొరుకుతుందని ఎదురు చూసిన ప్రజలకు నిరాశ ఎదురయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత సంవత్సరం గోదావరి వరదల నేపథ్యంలో భద్రాచలంలో పర్యటించిన ముఖ్యమంత్రి గోదావరికి రెండు పక్కల ఉన్న కరకట్టలను ఎత్తును పెంచి వచ్చే ఏడాది కల్లా శాశ్వత పరిష్కారం చేపడతామని వెయ్యి కోట్లు ప్రకటించి సంవత్సరం దాటినప్పటికి ఆర్థికపరమైన జీవోలు గానీ ఎస్టిమేషన్లు గానీ టెండర్ల పిలుపులు గానీ ఎటువంటివి జరగలేదని చివరికి ఒక గంప మట్టి కూడా పోయలేదని ధ్వజమెత్తారు. నివాసయోగ్యమైన ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలను ఖాళీ చేయించి పక్కా ఇల్లు ఇస్తామని మాట ఇచ్చి ఇంత వరకు ఒక ఇల్లు ఇచ్చిన దాఖలాలు లేవని అన్నారు. గోదావరి పరివాహక ప్రాంత ప్రజలు ఏ క్షణాన వరదలు వస్తాయో అని గుండె చేత పట్టుకొని బతుకుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. భద్రాచల రామాలయం అభివృద్ధికి 100 కోట్లు, గోదావరి పరివాహక ప్రాంతాలు ముంపుకు గురవకుండా వెయ్యి కోట్లు, ఖమ్మంలో తీగల వంతెన కడతామని 220 కోట్లు ప్రకటించారే తప్ప ఒక్క రూపాయి నిధులను విడుదల చేసింది లేదన్నారు. ఇప్పుడు ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఖమ్మం పాలేరు మధ్యలో ఉన్న మున్నేరు మీద రిటర్నింగ్ వాల్స్ కోసం 150 కోట్లుతో నిర్మిస్తామని చెప్పడం హాస్యాస్పదంగా ఉందని అన్నారు. సొంత రాష్ట్రం లో ఉన్న సమస్యలు తీర్చకుండా పక్క రాష్ట్రాలపై దృష్టి పెట్టడం ఏంటని ప్రశ్నించారు. పోరాడి తెచ్చుకున్న తెలంగాణలో ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉందని రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టడం ఖాయమన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ సమస్యలన్నింటికీ శాశ్వత పరిష్కారం చూపెడతామన్నారు. ఈ కార్యక్రమాల్లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిషత్ ఛైర్మన్ కోరం కనకయ్య, మాజీ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, జారె ఆదినారాయణ, బొర్రా రాజశేఖర్, ముప్పా విజయబాబు, తుళ్లూరి బ్రహ్మయ్య, బాణోతు విజయబాయి, యడవల్లి కృష్ణ, నాగ సీతారాములు, వూకంటి గోపాలరావు, ఆళ్ల మురళి, తూము చౌదరి, నాగేంద్ర త్రివేది, మల్లిఖార్జున్, కాంగ్రెస్ శ్రేణులు, పొంగులేటి అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# విశాఖలో ఇనార్బిట్ మాల్ నిర్మాణానికి భూమిపూజ చేసిన వైఎస్ జగన్

- మొదటి పేజి తరువాయి

కాల్ దూరంలో అందుబాటులో ఉంటామన్నారు. ఈ మాల్ ఇక్కడకు రావడంతో విశాఖపట్నం రూపురేఖలు మారుతాయన్నారు. ఈ మాల్ దక్షిణాదిలోనే అతిపెద్ద మాల్ కావొచ్చునని పేర్కొన్నారు. ఇక్కడ మాల్ కోసం రూ.600 కోట్ల భారీ పెట్టుబడి పెడుతున్నారని, దీంతో ఎనిమిది వేలమందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. పన్నెండు, పదమూడు ఎకరాల్లో మాల్ వస్తుందని, ఆ తర్వాత మిగతా నాలుగైదు ఎకరాల స్థలంలో ఫేజ్ 2 కింద ఐటీ స్పేస్‌ను తయారు చేస్తామన్నారు. ఇక్కడ ఇంటర్నేషనల్ స్టాండర్డ్ కన్వెన్షన్ సెంటర్ నిర్మించే ప్రణాళికలు ఉన్నాయన్నారు. వీటి ద్వారా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరుగుతాయన్నారు.రానున్న రోజుల్లో విశాఖను గ్లోబల్ చార్ట్‌లో పెట్టే విధంగా ముందుకు సాగుతున్నట్లు చెప్పారు. ఇది వరకు అదానీ డేటా పార్క్‌ను, భోగాపురం విమానాశ్రయానికి భూమిపూజ చేశామని గుర్తు చేశారు. శ్రీకాకుళంలోని మూలపేటలో సీపోర్ట్‌కూ శంకుస్థాపన చేశామన్నారు. ఇవన్నీ ఉత్తరాంధ్ర రూపురేఖలను పూర్తిగా మార్చుతాయన్నారు. వీటి తర్వాత ఇప్పుడు విశాఖకు సౌతిండియాలోనే అతిపెద్ద మాల్ రానుందన్నారు. విశాఖలో ఒబెరాయ్ హోటల్స్ రానున్నాయన్నారు. మరో హోటల్ చైన్ కూడా ఇక్కడకు రానుందన్నారు.

## కూరగాయల మార్కెట్‌లో రాహుల్ గాంధీ..

**హైదరాబాద్ :** దేశంలోని సమస్యలను తెలుసుకునేందుకు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ప్రజలతో మమేకమవుతున్నారు. మెకానిక్‌లతో, ట్రక్కు డ్రైవర్లతో, రైతులతో.. ఇలా అవకాశం చిక్కినప్పుడల్లా వారిని కలిసి మాట్లాడుతున్నారు. వారి కష్టసుఖాలను అడిగి తెలుసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో కూరగాయల మార్కెట్‌లో ఆయన ప్రత్యక్షమయ్యారు. ఈ రోజు తెల్లవారుజామున ఢిల్లీలో ఓ మార్కెట్ ను రాహుల్ ఆకస్మికంగా సందర్శించారు. ఆసియాలోనే అతిపెద్ద మార్కెట్ అయిన ఆజాద్‌పూర్ మండీలో కలియదిరిగారు. కూరగాయలు, పండ్ల వ్యాపారులతో మాట్లాడారు. ధరల వివరాలను ఆరా తీశారు. ఇందుకు సంబంధించిన వీడియోను కాంగ్రెస్ ట్వీట్ చేసింది. అంతకుముందు శనివారం రామేశ్వర్ అనే వ్యాపారి మాట్లాడుతూ కన్నీళ్లు పెట్టుకుంటున్న వీడియోను రాహుల్ గాంధీ ట్వీట్ చేశారు. టమాట ధరలు ఎక్కువగా ఉన్నాయని, వాటిని కొనేందుకు తన దగ్గర డబ్బులు లేవని ఆ వ్యాపారి కన్నీళ్లు పెట్టుకున్నాడు. "మేం వాటిని ఏ ధరకు విక్రయిస్తామో మాకే తెలియదు. అవి వర్షంలో తడిసిపోయినా, లేదా ఇంకేమైనా జరిగినా.. మేం మొత్తం నష్టపోతాం" అని చెప్పాడు. రోజుకు రూ.100 నుంచి రూ.200 కూడా రావడం లేదని వాపోయాడు. "ఈ దేశం రెండు వర్గాలుగా విడిపోయింది. ఓవైపు ప్రభుత్వ మద్దతు ఉన్న ధనికులు.. మరోవైపు ధరల పెరుగుదలతో ఇక్కట్లు పడుతున్న పేదలు ఉన్నారు. ధనికులు, పేదల మధ్య అంతరం పెరిగిపోతోంది. దీన్ని మనం మార్చాలి. ఈ కన్నీళ్లను తుడవాలి" అంటూ ఈ వీడియోపై రాహుల్ రాసుకొచ్చారు. ఈ నేపథ్యంలోనే కూరగాయల మార్కెట్‌కు రాహుల్ వెళ్లినట్లు సమాచారం.

## జేసీ ప్రభాకర్ రెడ్డికి తెలంగాణ హైకోర్టు నోటీసులు

**హైదరాబాద్** :జేసీ ప్రభాకర్ రెడ్డికి తెలంగాణ హైకోర్టు మంగళవారం నోటీసులు జారీ చేసింది. దివాకర్ ట్రావెల్స్ బీఎస్3 వాహనాలను బీఎస్4గా మార్చి తప్పుడు రిజిస్ట్రేషన్లతో నడుపుతున్నారని అభియోగాలు రావడంతో ప్రభాకర్ రెడ్డికి, తెలంగాణ రవాణా శాఖకు, హోంశాఖ ముఖ్య కార్యదర్శి, సీబీఐ, డీజీపీలకు హైకోర్టు నోటీసులు జారీ చేసింది. వీరి ట్రావెల్స్‌పై తాడిపత్రి ఎమ్మెల్యే పెద్దారెడ్డి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. తెలంగాణలో బీఎస్3 వాహనాలను అక్రమంగా నడుపుతున్నారని, ఏడాది క్రితం ఫిర్యాదు చేసినప్పటికీ అధికారులు పట్టించుకోలేదని పెద్దారెడ్డి పేర్కొన్నారు. బీఎస్3 వాహనాలను బీఎస్4గా తప్పుడు రిజిస్ట్రేషన్ చేయించారని ఆరోపించారు. జేసీ ప్రభాకర్ రెడ్డి వాహనాలను జప్తు చేసి సీబీఐతో దర్యాప్తు చేయించాలని కోరారు. పెద్దారెడ్డి పిటిషన్‌పై విచారణను కోర్టు సెప్టెంబర్ 12కు వాయిదా వేసింది.

## మోదీ ప్రభుత్వంపై అవిశ్వాసం తీర్మానం.. లోక్ సభలో చర్చకు తేదీల ఖరారు

- మొదటి పేజి తరువాయి

విపక్షాల అవిశ్వాస తీర్మానాన్ని లోక్ సభ స్పీకర్ స్వీకరించారు. ఆగస్టు 8 నుంచి మూడు రోజుల పాటు అవిశ్వాస తీర్మానంపై చర్చ జరుగనుంది. ఆగస్టు 10వ తేదీన ప్రధాని మోదీ ప్రసంగించనున్నారు. లోక్ సభలో ఎన్డీయేకు పూర్తి మెజార్టీ ఉంది. విపక్ష ఇండియా కూటమికి 144 మంది ఎంపీల బలం ఉంది. ఈ నేపథ్యంలో, అవిశ్వాస తీర్మానం నుంచి కేంద్ర ప్రభుత్వం సులువుగా గట్టెక్కుతుంది. ఈ విషయం విపక్షాలకు తెలిసినప్పటికీ... కేవలం మణిపూర్ ఘటనపై మోదీ స్పందించాలనే లక్ష్యంతోనే విపక్షాలు అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టాయి.

## మంత్రి కేటీఆర్‌కు సుఖేశ్ చంద్రశేఖర్ లీగల్ నోటీసులు!

**హైదరాబాద్** : తనను కించపరిచేలా వ్యాఖ్యలు చేసిన తెలంగాణ ఐటీ మంత్రి కేటీఆర్ తనకు బేషరతుగా క్షమాపణలు చెప్పాలంటూ సుఖేశ్ చంద్రశేఖర్ లీగల్ నోటీసులు జారీ చేశారు. తనపై చేసిన వ్యాఖ్యలను వారం రోజుల్లోగా ఉపసంహరించుకొని, క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేసారు. లేదంటే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అందులో హెచ్చరించారు. సుఖేశ్ చంద్రశేఖర్ మనీలాండరింగ్కేసులో ఆరోపణలు ఎదుర్కొంటూ అరెస్టయ్యారు.

## రాయపాటి నివాసం సహా తొమ్మిదిచోట్ల ఈడీ సోదాలు

తెలుగుదేశం పార్టీ నేత, మాజీ ఎంపీ రాయపాటి సాంబశివరావు సహా ట్రాన్స్‌స్ట్రాయ్ డైరెక్టర్ల ఇళ్లలో ఈడీ సోదాలు నిర్వహించింది. హైదరాబాద్, గుంటూరులో తొమ్మిది చోట్ల ఈడీ బృందాలు తనిఖీలు నిర్వహిస్తున్నాయి. రాయపాటి హైదరాబాద్, జూబ్లీ హిల్స్ లోని రోడ్ నెంబర్ 27లో నివసిస్తున్నారు. హైదరాబాద్‌తో పాటు గుంటూరులోని ఆయన నివాసాల్లో ఈడీ అధికారులు సోదాలు నిర్వహిస్తున్నారు. ఈ కంపెనీ దాదాపు పదమూడు బ్యాంకుల నుండి తొమ్మిది వేల కోట్లకు పైగా రుణాలు తీసుకొని, డొల్ల కంపెనీలకు మళ్లించినట్లుగా సీబీఐ ఇదివరకు కేసు నమోదు చేసింది. సీబీఐ ఎఫ్ఐఆర్ ఆధారంగా ఈడీ మనీలాండరింగ్ కేసు నమోదు చేసింది. ట్రాన్స్‌స్ట్రాయ్ కంపెనీ ఖాతాల నుండి నిబంధనలకు విరుద్ధంగా సింగపూర్‌కు నగదు బదిలీ అయినట్లు ఈడీ అధికారులు అనుమానిస్తున్నారు. ఈ నేపథ్యంలో మంగళవారం సోదాలు జరుగుతున్నాయి.

## ఢిల్లీకి సంబంధించి ఏ చట్టాన్నైనా రూపొందించే అధికారం పార్లమెంటుకు ఉంది

దేశ రాజధాని ఢిల్లీలో ప్రభుత్వ అధికారుల నియామకాలు, బదిలీలకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం ఢిల్లీ పరిపాలన సేవల నియంత్రణ బిల్లును తీసుకొచ్చిన సంగతి తెలిసిందే. ఈ బిల్లును కాసేపటి క్రితం కేంద్ర హోంమంత్రి అమిత్ షా లోక్ సభలో ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా అమిత్ షా మాట్లాడుతూ... ఢిల్లీకి సంబంధించి ఏ చట్టాన్నైనా తీసుకొచ్చే అధికారాన్ని పార్లమెంటుకు రాజ్యాంగం కల్పించిందని చెప్పారు. చట్టాన్ని తీసుకొచ్చే అధికారం కేంద్ర ప్రభుత్వానికి ఉందని గతంలోనే సుప్రీంకోర్టు తెలిపిందని అన్నారు. కేవలం రాజకీయపరమైన దురుద్దేశాలతోనే బిల్లును అడ్డుకునేందుకు విపక్షాలు ప్రయత్నిస్తున్నాయని విమర్శించారు. బిల్లును అనుమతించాలని స్పీకర్ ను కోరారు. విపక్షాల ఆందోళనల మధ్యే బిల్లును స్పీకర్ స్వీకరించారు.

## జగన్ పై దాడి కేసు విజయవాడ నుండి విశాఖ కోర్టుకు బదిలీ

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌పై కోడికత్తితో జరిగిన దాడి కేసు విశాఖకు బదిలీ అయింది. ఈ కేసుకు సంబంధించి ఇప్పటి వరకు విజయవాడ ఎన్ఐఏ కోర్టులో విచారణ సాగగా, ఇక ముందు విశాఖ ఎన్ఐఏ కోర్టులో జరుగుతుందని ఈరోజు కోర్టులో జరిగిన విచారణ సందర్భంగా న్యాయమూర్తి తెలిపారు. 2018 అక్టోబర్‌లో విశాఖ విమానాశ్రయంలో జగన్‌పై శ్రీనివాస్ అనే వ్యక్తి కోడికత్తితో దాడి చేశాడు. దాడికి పాల్పడ్డ నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. నాటి నుండి విజయవాడ ఎన్ఐఏ కోర్టులో విచారణ కొనసాగుతోంది.

శుభ తెలంగాణ
RNI-TELTEL/2017/72695
ఉన్నది ఉన్నట్టుగా రాసే తెలుగు దినపత్రిక
బుధవారం | మేడ్చల్
2 ఆగస్టు 2023
www.subhatelangana.in



## మతోన్మాద ఫాసిస్టు శక్తులకు మరియు కార్పొరేట్ అనుకూల ఆర్థిక విధానాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ప్రజా సమీకరణ కార్యక్రమం




**శుభ తెలంగాణ :**సి సి సి నిర్ణయం

ఎంసిపిఐ(యు) – ఆర్ఎంపీఐ లతో కూడిన కమ్యూనిస్టు కోఆర్డినేషన్ కమిటీ (సిసిసి) మూడు రోజుల సమావేశం కామ్రేడ్ కే గంగాధరన్ కామ్రేడ్ కిరణ్ సెకోన్ గార్ల అధ్యక్షతన జరిగినది. బాగ్ లింగంపల్లి ఓంకార్ భవన్ హాల్లో ఆగస్ట31,అక్టోబర్ 1 తేదీలలో రెండు రోజులపాటు జరిగిన ఎం సి పి ఐ (యు) – ఆర్ ఎమ్ పి ఐ సంయుక్తంగా ఏర్పడిన కమ్యూనిస్టు కోఆర్డినేషన్ కమిటీ(సిసిసి) సమావేశాలు ముగింపు సందర్భంగా సమావేశం తీసుకున్న నిర్ణయాలను సిసిసి జాతీయ నాయకులు ప్రెస్ మీట్ ద్వారా నిర్ణయాలను వెల్లడించారు. ఈ సందర్భంగా ఎం సి పి ఐ యు జాతీయ ప్రధాన కార్యదర్శి మద్దికయల అశోక్ ఓంకార్, ఆర్.ఎం.పి.ఐ జాతీయ ప్రధాన కార్యదర్శి మంగ రామ్ పాస్ల లు మాట్లాడుతూ...మోడీ గవర్నమెంట్ యొక్క మతోన్మాద ఫాసిస్టు శక్తులకు మరియు కార్పొరేట్ అనుకూల ఆర్థిక విధానాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ప్రజా సమీకరణ కార్యక్రమానికి ఆమోదించింది.

రాష్ట్ర కేంద్ర అధికారుల రహస్య సహకారంతో మణిపూర్ ప్రజల జీవితాలపై మరియు ఆస్తులపై ముఖ్యంగా మైనారిటీ వర్గ ఆదివాసి కుక్కి ప్రజల ప్రాణాలపై ఆస్తులపై నా హేయమైన దాడులకు పాల్పడుతూ భయానక వాతావరణం పరిస్థితులను తీవ్రంగా పరిగణించింది. ముఖ్యంగా మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలు, ప్రజలందరి సమక్షంలో నగ్నంగా ఊరేగిస్తూ లైంగిక దాడులకు పాల్పడిన హీనమైన యావత్ భారత దేశం సిగ్గుతో తల దించుకునే ఘటన పై ప్రధాని మోడీ తన నేర పూరిత ఉదాసీన ప్రకటన, స్పందనను తీవ్రంగా తప్పు పట్టింది. తక్షణమే ముఖ్య మంత్రిని బర్తరఫ్ చేయాలని,మణిపూర్ లో శాంతి మరియు న్యాయం జరిగేల చర్యలు చేపట్టాలని %జజజ% డిమాండ్ చేస్తూ తీర్మానం చేసింది.

సెక్యులర్, ప్రజాస్వామ్యం రక్షనకై బీజేపి ని రానున్న ఎన్నికలలో ఓడించటానికి బీజేపేతర పార్టీలు 'ఇండియా ' %×.చీ.ఱ.×ూ% బ్యానర్ కింద కూడటం ఆహ్వానిస్తున్నామని %జజజ% నాయకులు తెలిపారు.

రానున్న 3 నెలల పాటు ప్రజా సమీకరణ చేస్తూ ప్రజా వ్యతిరేక ఉద్యమాలు చేపడుతూ చారిత్రాత్మకమైన నవంబర్ 7 వ తేదీన పెద్ద ఎత్తున పెద్దది నా ర్యాలీ నిర్వహించాలని నిర్ణయించాం. ఈ కార్యక్రమం మోడీ గవర్నమెంట్ విధానాల వలన పెరిగిన నిరుద్యోగం అధిక ధరలు దళితుల పైన మైనారిటీల పైన మహిళల పైన ఆర్ఎస్ఎస్ లాంటి ఫాసిస్టు మతతత్వ శక్తుల దాడుల పట్ల చైతన్యవంతం చేయడం జరుగుతుంది.

కమ్యూనిస్టు కోఆర్డినేషన్ కమిటీ( %జజజ%) కి కామ్రేడ్ అశోక్ ఓంకార్ ,ఎం సి పి ఐ (యు) అఖిల భారత కార్యదర్శి మరియు కామ్రేడ్ మంగత్ రామ్ పాస్ లా, ఆర్ ఎం పి ఐ అఖిలభారత కార్యదర్శి గారలు ఇద్దరు కన్వీనర్లుగా ఎన్నుకోబడ్డారు.

ఈ %జజజ% సమావేశం బిఎన్ హాల్,ఓంకార్ భవన్, హైదరాబాదులో 31జులై, 1ఆగస్టు రెండు రోజులు జరిగినవి. మొదటగా గాద గోని రవి ఎంసీపిఐ(యు) తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి స్వాగత ఉపన్యాసం చేసినారు.

## అక్రమ వడ్డీ వ్యాపారులపై పోలీసుల దాడులు.



**శుభ తెలంగాణ :**రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ ఆదేశాల మేరకు సిరిసిల్ల డిఎస్పీ ఉదేయ్ రెడ్డి పర్యవేక్షణలో జిల్లా పరిధిలోని తంగాలపల్లి మండల పరిధిలోని సారంపల్లి గ్రామంలో మునిగెల అంజయ్య అనే వ్యక్తి అక్రమ అధిక వడ్డీ వ్యాపారం చేస్తునదని నమ్మదగిన సమాచారం మేరకు సిరిసిల్ల రూరల్ సి.ఐ సదన్ కుమార్, ఎస్.ఐ వెంకటేశ్వర్లు సిబ్బంది తో కలసి సోమవారం రోజున సాయంత్రం దాడులు జరిపి అంజయ్య ఇంట్లో ప్రాంసరి నోట్స్,బాండ్ పేపర్స్,వాహనాలు,సాధబైనమా పేపర్స్, బుక్స్, నగదు స్వాధీనం చేసుకొని అంజయ్య ని అరెస్ట్ చేసి కేసు నమోదు చేయడం జరిగిందని రూరల్ సి.ఐ మంగళవారం రోజున ఒక ప్రకటనలో తెలిపారు.

మొత్తం స్వాధీనపరుచుకున్న వాటి వివరములు :

1. 10 బాండ్ పేపర్స్ రూ 20,72,064/-
2. 8 ప్రంసరి నోట్స్ రూ. 4,61,000/-
3. 21సాధబైనమా పేపర్స్ మరియు బుక్స్ రూ. 20,90,300/-
4. నగదు రూపాయలు 1,50,000/-
5. ఒక ద్విచక్ర వాహనం, ఒక ట్రాక్టర్.

ఈ సందర్భంగా సి.ఐ సదన్ కుమార్ మాట్లాడుతూ..

జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు జిల్లాలో దాడులు యధాతథంగా కొనసాగుతూనే ఉంటాయి,కాబట్టి ఇకనైనా అక్రమ వడ్డీ వ్యాపారులు, చిట్ ఫండ్ వ్యాపారులు తమ పద్ధతి మార్చుకోకపోతే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోబడుతాయని హెచ్చరించారు.అప్పు తీసుకోవడం,ఇవ్వడం నేరం కాదు కానీ %=దీ×% నియమనిబందనలు,తెలంగాణా మని లెండింగ్ చట్టంలోని నిబంధనల ప్రకారం చట్ట బద్ధంగా ఎవరైనా లైసెన్స్ తొ అప్పులు ఇవ్వవచ్చు, తీసుకోవచ్చు.కాని చట్ట విరుద్ధంగా, అధిక వడ్డీ రేట్లతో సామాన్యుల పై దౌర్జన్యం చేస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ హెచ్చరించారు

ఈ టాస్క్ లో సిరిసిల్ల రూరల్ ఇన్స్పెక్టర్ సదన్ కుమార్,ఎస్.ఐ వెంకటేశ్వర్లు, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# ఖబర్ధార్ అంటే బయపడతామా....?



- కూన శ్రీశైలం గౌడ్ పై ఆగ్రహం వ్యక్తం చేసిన బి.ఆర్.ఎస్ పార్టీ కౌన్సిలర్లు.
- ఇష్టానుసారంగా మాట్లాడితే ఉరుకునేవారు లేరు:-సన్న శ్రీశైలం యాదవ్.
- బహిరంగ చర్చకు మేము సిద్ధం మీరు సిద్ధమా.....?
- రానున్న ఎన్నికలో ప్రజలే బుద్ధి చెప్తారు.

**శుభ తెలంగాణ :**పనిచేస్తున్న ప్రభుత్వంపై అనుచిత ప్రచారాలు చేస్తూ ఇష్టానుసారంగా మాట్లాడుతున్న నాయకులకు రానున్న ఎన్నికల్లో ఓటు ద్వారా ప్రజల బుద్ధి చెప్తారని బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఓ ప్రకటనలో తెలిపారు.కొంపల్లి మున్సిపాలిటీలోని స్థానిక మున్సిపాలిటీ చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్ ఆధ్వర్యంలో స్థానిక కౌన్సిలర్ తో కలిసి మున్సిపల్ కార్యాలయంలోని విలేకర్ల సమావేశాన్ని నిర్వహించారు.ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ పని చేస్తున్న ప్రభుత్వంపై తప్పుడు ప్రచారాలు చేస్తూ ఇష్టానుసారంగా మాట్లాడుతున్నటువంటి మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ కు ఇది సరికాదని ఇతబూ ఇచ్చారు.గత ప్రభుత్వంలో మీరు ఉన్నప్పుడు మున్సిపాలిటీకి చేసింది ఏమీ లేదని కొంపల్లి మున్సిపాలిటీ ఏర్పడిన తర్వాత కోట్ల రూపాయల నిధులతోటి ఎన్నో అభివృద్ధి పనులు చేసుకున్నామని వారన్నారు. ఉమామహేశ్వర కాలనీలోని సుమారు 15 కోట్ల రూపాయలతో మంత్రి కేటీఆర్. కెసిఆర్. స్థానిక ఎమ్మెల్యే కె.పి వివేకానంద గౌడ్.ఎమ్మెల్సీ శంబీపూర్ రాజు సహకారంతో చెరువు కట్ట పనులను పూర్తి చేసుకున్నామని ప్రజల క్షేమమే బిఆర్ఎస్ పార్టీ లక్ష్యం అని వారు అన్నారు. ఇప్పటికి ఎన్నో పార్టీలు మారి నీ సొంత లబ్ధి కోసమే పని చేశావని గతంలో నువ్వు ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు మీది కుటుంబ పరిపాలన జరిగిందని ఆ విషయం అందరికీ తెలుసని వారు సవాల్ విసిరారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత రాష్ట్రంలోని అన్ని గ్రామాలు. మున్సిపాలిటీలు శరవేగంగా అభివృద్ధి చెందాయని గత పాలకుల చేతిలో హింసాత్మకంగా ఉన్నటువంటి ప్రజలు నేడు బిఆర్ఎస్ పార్టీ వచ్చాక సుఖ సంతోషాలతో ఉంటున్నారని ప్రతి ఇంటికి ఏదో ఒక రూపంలో పథకాలు చేరుతున్నాయని కొనియాడారు. బిఆర్ఎస్ పార్టీపై మాట్లాడాలంటే పూర్తిగా అవగాహన ఉండాలని గతంలో ఎమ్మెల్యేగా ఉన్న కూన శ్రీశైలం గౌడ్ కు మున్సిపాలిటీలోని విధివిధానాలు తెలువదా అని మండిపడ్డారు.

మున్సిపాలిటీలో అభివృద్ధికై ఎన్ని డబ్బులు వెచ్చించామనేది అలాగే ఎంత అభివృద్ధి జరిగింది అనేదానికి ఒక పుస్తకాన్ని నిర్మించామని ఆ పుస్తకాన్ని కూడా కూన శ్రీశైలం గౌడ్ ఇంటికి కొరియర్ ద్వారా పంపిస్తామని ఒకసారి పుస్తకాన్ని చూసిన తర్వాత ఎంత అభివృద్ధి జరిగింది అనేది నిరూపిస్తామని దానికి బహిరంగంగా చర్చకు తాము సిద్దంగా ఉన్నామని అవసరమైతే ముఖాముఖి చర్చకు రావాలని కూన శ్రీశైలం గౌడ్ కి మున్సిపాలిటీ చైర్మన్ శ్రీశైలం యాదవ్ సవాల్ విసిరారు రాష్ట్ర ప్రభుత్వంపై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నటువంటి నాయకులకు ప్రతిపక్ష పార్టీలకు రానున్న రోజుల్లో ప్రజలు బుద్ధి చెప్తారని సమయం ఆసన్నమవుతుందని వారన్నారు.ఈ సమావేశంలో వైస్ చెర్మన్ గాంగ్య నాయక్.కౌన్సిలర్ పూజారి వసంత-లక్ష్మణ్ గౌడ్.మంజుల-కుమార్ గౌడ్.సన్న రవి యాదవ్.సంజు యాదవ్. సీనియర్ నాయకులు కృష్ణ సాగర్.లక్ష్మణ్ గౌడ్.వినోద్ కుమార్.ప్రవీణ్ రావు.తదితరులు పాల్గొన్నారు.

**ఖబర్దార్ అంటే భయపడతామా:- సన్న శ్రీశైలం యాదవ్**

కూన శ్రీశైలం గౌడ్ నాయకుడా లేక గుండాన అంటూ కూన శ్రీశైలం గౌడ్ ను సూటిగా ప్రశ్నించారు ఖబర్దార్ అనే మాట ఒక నాయకుడు అనొచ్చా అంటూ ఖబర్దార్ అంటే ఇక్కడ భయపడే నాయకుడు ఎవరు లేరని నోరు అదుపులో పెట్టుకొని ఒక నాయకుడిగా మాట్లాడాలని ప్రతి నాయకుడికి ప్రశ్నించే హక్కు ఉంటుందని దానిని అడిగే విధి విధానాలు కూన శ్రీశైలం గౌడ్ లేవని రానున్న ఎన్నికల్లో తమకు ఓటమిపాలు తప్పదని ఇలాంటి పనిచేసే ప్రభుత్వాలపైన బురదజల్లే ప్రయత్నాలు చేస్తున్నారని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు ఒక నాయకుడిగా మాట్లాడాలని ఇస్తానుసారంగా ఖబర్దార్ అంటూ మాట్లాడితే చూస్తూ ఎవరు ఊరుకోలేరని వరుస వాళ్ళు వేశారు.

## భారత్ మాత వృద్ధాశ్రమంలో అన్నదానం చేసిన బీఆర్ఎస్ నాయకులు ఎస్.చందర్ రావు..

జవహర్ నగర్ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ ను ఆశీర్వదించిన వృద్ధులు..



**జవహర్ నగర్, ఆగస్టు 1,(శుభ తెలంగాణ)**జవహర్ నగర్ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ జన్మదిన సందర్భంగా మేడ్చల్ జిల్లా ఉప్పల్ లోని భారత్ మాత వృద్ధాశ్రమంలో అన్నదానం చేసిన దంపతులు ఎస్.చందర్ రావు,పద్మావతి మరియు కుటుంబ సభ్యులు.ఈ సందర్భంగా జవహర్ నగర్ బీఆర్ఎస్ నాయకులు చందర్ రావు మాట్లాడుతూ సోదర సమానులు జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ శ్రీ రెడ్డి శెట్టి శ్రీనివాస్ జన్మదిన సందర్భంగా వృద్ధులకు అన్నదానం చేసామని ప్రతి ఏటా ఏదో ఒక సామాజిక కార్యక్రమాన్ని నిర్వహిస్తామని అందులో భాగంగా ఈసారి అన్నదాన కార్యక్రమం నిర్వహించామని పేర్కొన్నారు. అన్నదాన కార్యక్రమం అనంతరం జవహర్ నగర్ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ ను కోటి కాంతుల చిరునవ్వుతో సుఖ సంతోషాలతో ఉండాలని ఆశీర్వదించిన వృద్ధులు..

## జవహర్ నగర్ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన టిఆర్ఎస్ నాయకులు చందర్ రావు..

**జవహర్ నగర్,ఆగస్టు01,(శుభ తెలంగాణ)**జవహర్ నగర్ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ జన్మదిన సందర్భంగా బాలాజీ నగర్ లోని వారి నివాసంలో బిఆర్ఎస్ నాయకులు ఎస్. చందర్ రావు శాలువాతో సత్కరించి వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ లక్ష్మీనారాయణ, ఎస్ దిలేష్, శ్రీమాన్,వంశీకృష్ణ,నరేష్, హేమంత్ తదితరులు పాల్గొని డిప్యూటీ మేయర్ రెడ్డి శ్రీనివాస్ కి శుభాకాంక్షలు తెలియజేశారు.



## అపర్ణ వెంచరుకు మోక్షం ఎప్పుడు........?

**శుభ తెలంగాణ :**కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని అపర్ణ వెంచర్లో భారతీయ జనతా పార్టీ నాయకులు స్థానిక మున్సిపాలిటీ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు ఆదమ జనార్దన్ రెడ్డి ఆధ్వర్యంలో కాలనీలోని బిజెపి పార్టీ కౌన్సిలర్ ఆదిరెడ్డి రాజిరెడ్డి మరియు కాలనీవాసులతో కలిసి పరిశీలించారు అనంతరం విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ తమ ప్రియతమ నాయకుడు మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ పై మాట్లాడినటువంటి అపర్ణ సొసైటీ అధ్యక్షురాలు సంగీత రెడ్డి మాట్లాడిన మాటలు సరికాదని ఒక మాజీ ఎమ్మెల్యే ని పట్టుకొని నోటికి వచ్చినట్టు మాట్లాడడం ఏంటని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. కాలనీలోని పూర్తిగా మురికి నీరు రావడంతో ఇండ్లలో ఉండలేని పరిస్థితి ఉందని కాలనీలోని తాను ఉన్న లేనట్టేనని ప్రజల సమస్యల పైన ఏ ఒక్కరోజు కూడా తాను పరిశీలించలేదని అలాంటి వ్యక్తి ఎమ్మెల్యే స్థాయి ఉన్నటువంటి వ్యక్తిని ఇష్టానుసారంగా తిట్టడం మితిమీరి మాట్లాడడం సబబు కాదని వారన్నారు. కాలనీలోని పూర్తిగా నీరు రావడంతో ప్రజలు బయటకు రాలేని దుస్థితి ఏర్పడిందని అపర్ణ గేటు నుండి రోడ్డు పూర్తిగా గుంతల మయంగా మారిందని ఈ సమస్యల పైన అధికార పార్టీ పట్టించుకోవడంలేదని మున్సిపాలిటీలోని ప్రతి కాలనీలో ఇలాంటి పరిస్థితే ఉందని డ్రైనేజీ వ్యవస్థ పూర్తిగా పాడైపోయిందని డ్రైనేజీలోకి వర్షపు నీరుని మళ్లించడంతో డ్రైనేజీలు పొంగి పోవడం దుర్వాసన రావడం వంటివి కాలనీలో నెలకొన్న సమస్యలని అధికారులకు ఎన్నిసార్లు విన్నవించుకున్నా నిమ్మకు నిరెత్తినట్టుగా వ్యవహరిస్తున్నారని తమను పట్టించుకునే నాధుడే కరువయ్యాడని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు.

# ప్రభుత్వానికి పంచాయతీ కార్మికుల కన్నీళ్లు కనబడడం లేదా....

**జహీరాబాద్ బీఎస్పీ అసెంబ్లీ ఇన్చార్జ్ సిద్ధూ రావణ్**

**జహీరాబాద్, ఆగస్టు1,(శుభ తెలంగాణ)**జహీరాబాద్ నియోజకవర్గం లో ఝరాసంగం మండలంలో పంచాయితీ కార్మికుల ధర్నా- ర్యాలీ నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జహీరాబాద్ బీఎస్పీ అసెంబ్లీ ఇంచార్జ్ సిద్ధు రావణ్ పంచాయితీ కార్మికుల సమస్యల గురించి ప్రభుత్వాన్ని ఎండగట్టడం జరిగింది. సిద్దు రావణ్ మాట్లాడుతూ బంగారు తెలంగాణ అని భ్రమలో ఉన్న ఈ సన్యాసుల ప్రభుత్వంలో పంచాయతీ కార్మికుల కన్నీళ్లు కనబడడం లేదా అని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.పంచాయితీ కార్మికులు సమస్యలు ప్రభుత్వానికి కనబడడం లేదా అని మండిపడ్దారు పంచాయతీ కార్మికులకు జీవో 60 ప్రకారం జీతాలు చెల్లించాలని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి పర్మనెంట్ చేయాలని ప్రభుత్వ ఉద్యోగులకు చెల్లించేటటువంటి డిఏ,టిఏ,ఈఎస్ఐ,పిఎఫ్ ,స్పెషల్ అలవెన్సును చెల్లించాలని జీవిత బీమా 10 లక్షలు మరియు ఆరోగ్య బీమా 10 లక్షలు గ్రాట్యుటీ 20 లక్షలు చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది.లేనిపక్షంలో తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. తధానంతరం పంచాయతీ కార్మికులతో ర్యాలీగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఆటో స్టాండ్ నుంచి ఎంపీడీవో కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో బీఎస్పీ నాయకులు , ఇస్సం మండల్ అధ్యక్షులు,రాహుల్ అసెంబ్లీ కార్యదర్శి,బాబురావు సీనియర్ నాయకులు, రాజు,




ప్రదీప్ ,యాదగిరి ,మోజెస్ ,బన్నీ ,అరుణ్ గోపాల్ , సంగమేశ్వర్ పంచాయతీ కార్మికుల అధ్యక్షుడు, పంచాయితీ కార్మికులుయువకులు తదితరులు పాల్గొన్నారు.

# వేములకొండను మండల కేంద్రంగా ప్రకటించాలి....

● ఓట్ల రాజకీయాలు చేయకూడదు.



**శుభ తెలంగాణ :**యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం నుంచి విభజించి వేములకొండను నూతన మండలంగా ఏర్పాటు చేయుట కొరకు అఖిలపక్షాల ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన దీక్షా కార్యక్రమములు నేటికీ 375 రోజులు గడిచినవి అని నీరజారెడ్డి ఈరోజు ధర్నాలో పాల్గొని ఆమె మాట్లాడుతూ వేములకొండకు మండలమునకు కావలసిన మౌలిక సదుపాయములు అర్హతలు కలిగి ఉన్న చుట్టుపక్కల గ్రామాలు చాలా ఉన్నందున వేములకొండను మండలము చేసినట్లయితే పరిపాలన సౌలభ్యం కలుగుతుందని అన్నారు అలాగే దాతలు ప్రభుత్వ ఆఫీసు సముదాయమునకు భూమిని కూడా దానం చేయడానికి సిద్ధంగా ఉన్నారు కనుక ప్రజా ప్రతినిధులు ప్రభుత్వము స్పందించి వేములకొండను మండల ప్రాధాన్యత కలిగినదిగా భావించి పరిశీలన చేసి తక్షణమే మండలంగా ప్రకటించవలెనని కోరుచున్నారు ఈ కార్యక్రమంలో అఖిలపక్షాల నాయకులు మహిళలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో బిఆర్ఎస్ వార్డు మెంబర్ కు అవమానం




**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 1 శుభ తెలంగాణ )**రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో ఎమ్మెల్యే పి ఏ శ్రీనివాస్ అవమానించారని యాచారం మండలం 11వ వార్డు మెంబర్ గౌరారం శ్రీనివాస్ రెడ్డి ఆవేదం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ప్రజాప్రతినిధులనీ అని చూడకుండా పీఏ ఆగౌరవ పారుస్తూ, అవమానాలకు గురి చేస్తున్నారని. అధికార పార్టీ ప్రజాప్రతినిధులని గౌరవించలేని పిఏ ఇక సామాన్య ప్రజలను ఏ విధంగా చూస్తాడో ఆలోచించుకోవలని అన్నారు.ఇప్పటికైనా పిఎస్ శ్రీనివాస్ తన ప్రవర్తన మార్చుకోవాలి.
సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల స్టేటస్ తెలుసుకోవడానికి క్యాంప్ కు కార్యాలయానికి వెళ్లడం జరిగిందని అక్కడ పలు రిలీఫ్ ఫండ్ చెక్కుల స్టేటస్ తెలుసుకుంటే అప్పుడే వచ్చినా ఎమ్మెల్యే పి ఏ శ్రీనివాస్ తన పట్ల అమర్యాదగా మాట్లాడుతూ ఎవరికి చెప్పుకుంటావో చెప్పుకోండి మీకు ఏం పని పాట లేదా అని తన వెంబడి వచ్చిన కార్యకర్తల ముందు తనను అవమానానికి గురి చేసిండని ఆవేదన వ్యక్తం చేశారు ఒక టిఆర్ఎస్ వార్డు మెంబర్ని ,మండల ప్రచార కార్యదర్శి ని ఇలా అవమాన పరిస్తే సాధారణ ప్రజల పరిస్థితి ఏంటని అన్నారు. ఈ విషయం పై ఎమ్మెల్యే మంచి రెడ్డి కిషన్ రెడ్డి కి పిర్యాదు చేయనున్నట్లు తెలిపారు.

# ఆర్టీసీ ఉద్యోగుల జీవితాల్లో వెలుగులు నింపిన సీఎం కేసీఆర్..



**శుభ తెలంగాణ:** రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ ఉద్యోగుల జీవితాల్లో వెలుగులు నింపి వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి వీళ్లం చేసినందుకు పిట్లం బిఆర్ఎస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. సందర్భంగా పిట్లం మార్కెట్ కమిటీ హాల్లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి వారు మాట్లాడుతూ 43 వేల ఆర్టీసీ ఉద్యోగులకు ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి వారికి ప్రభుత్వ ఉద్యోగంలో వీళ్లను చేసి వారి బతుకులకు వెలుగులు నింపి ఎట్టకేలకు వారి జీవన పరిస్థితి మెరుగుపడి వారి బతుకులు బాగు పడాలని ఉద్దేశంతో వారి స్థితిగతులను ఆలోచించి ప్రభుత్వం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ ఉద్యోగులు సీఎం కేసీఆర్ కు కృతజ్ఞతలు తెలుపుతూ సంతోషంగా పండగ జరుపుకున్నారు ఈ సందర్భంగా కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అన్నారం వెంకటరామిరెడ్డి, జెడ్పీటీసి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీపీ కవిత విజయ్, మార్కెట్ కమిటీ చైర్మన్ వాసవి సావిత్రి రమేష్, డిసిసిబి డైరెక్టర్ సాయి రెడ్డి మాజీ జెడ్పీటిసి ప్రతాపరెడ్డి, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎర్రబెల్లి అలసత్వం తో నియోజకవర్గంలో పేదలకు డబుల్ బెడ్ రూం ఇళ్ళు అందడం లేదు.

## బిజెపి మానుకోట జిల్లా అధ్యక్షుడు ఒద్దిరాజు రామచంద్రరావు



**శుభ తెలంగాణ :**పాలకుర్తి నియోజకవర్గంలో ప్రాతినిధ్యం వహిస్తున్న మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు గారి అలసత్వం కారణంగా అర్హులైన పేదలకు డబుల్ బెడ్ రూం ఇళ్ళు అందడం లేదని బీజేపీ మానుకోట జిల్లా అధ్యక్షుడు ఒద్దిరాజు రాంచందర్ రావు ఆరోపించారు. ఈ రోజు తొర్రూర్ లో స్థానిక పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ స్థాయి లో డబుల్ బెడ్ రూం ఇళ్ళ మంజూరీ కై ఉద్యమ కార్యాచరణ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ గారి నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ఇప్పటి వరకూ 4కోట్ల ఇండ్లు ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పథకం కింద ఇండ్లు నిర్మించి అర్హులైన పేదలకు అందించడం జరిగింది అని తెలిపారు.మన రాష్ట్రంలో కేసిఆర్ సర్కారు డబుల్ బెడ్ రూం ల.పేరుతో దగా చేస్తూ ఆశ చూపి వంచిస్తూ పేదల సొంతింటి కల ను,ఆశలను తన అధికార పీఠానికి మెట్లుగా వాడుకుంటూ పేదలను మోసం చేస్తున్న స్వార్థపరుడు కేసీఆర్ అని తెలిపారు.మరోవైపు పాలకుర్తి నియోజకవర్గం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు గారు పేదలకు డబుల్ బెడ్ రూం ఇళ్ళు నిర్మించడంలో పూర్తిగా వైఫల్యం చెందారు అని తెలిపారు.ఆర్టీఐ ద్వారా సమాచారం ప్రకారం పాలకుర్తి నియోజకవర్గంలో మంజూరీ అయినవి మొత్తం 2754.అని , అందులో నిర్మాణాలు పూర్తయినవి 1243అని, ఇంకా పెండింగ్ లో ఉన్నవి 1511అని, ఇందులో సగానికిపైగా ఇండ్లు పాక్షికంగా ప్లింత్ భీం ల దగ్గరనే ఉన్నాయి అని దీని ప్రకారం మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు గారు ఎంత అలసత్వం తో ఉన్నారనే దానికి నిదర్శనం అని తెలిపారు.ప్రభుత్వ లెక్కల ప్రకారం సిద్దిపేట నియోజకవర్గం లో 13,785కట్టబడినవని,డబుల్ బెడ్ రూం ఇళ్ళ పరిస్థితి లో పాలకుర్తి నియోజకవర్గమును సిద్దిపేట తో సరిపోల్చుకున్నప్పుడూ పాలకుర్తి నియోజకవర్గ సమర్థత 18శాతం అని, తెలిపారు.మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు గారు అలసత్వాన్ని వీడి తన 30ఏళ్ళ రాజకీయ అనుభవాన్ని పాలకుర్తి నియోజకవర్గ పేదల సంక్షేమం కోసం ఉపయోగించి అర్హులైన పేదలకు డబుల్ బెడ్ రూం ఇళ్ళు మంజూరీ చేయాలని, నిర్మాణం పూర్తయిన వాటిలో ఇళ్ళు లేని నిరుపేదలకు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పెదగాని సోమయ్య,లేగా రాం మోహన్ రెడ్డి, రాష్ట్ర నాయకులు పాకనాటి దామోదర్ రెడ్డి, జిల్లా నాయకులు రంగు రాములు,పరుపాటి రాం మోహన్ రెడ్డి, సాయిని ఝాన్సీ,దుబ్బ రాజశేఖర్,సుంకరనేని కోటేశ్వర్, వివిధ మండలాల అధ్యక్షులు పల్లె కుమార్, బొచ్చు సురేష్,వడ్లకొండ రవి,బొమ్మనబోయిన కుమార్, పైండ్ల రాజేష్,పెదగౌని రాజు,నర్సింహా చారి,నూకల నవీన్,సత్తెన్న,కె.శివ,రవి,ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరు గొర్రెల (సంత)అంగడిలో వసతుల కరువు

● రదారి వసూలు పై ఉన్న శ్రద్ధ, కనీస వసతులపై పెట్టని మున్సిపల్ శాఖ.....
● జిఎంపిఎస్ జిల్లా నాయకులు కొమ్మనబోయిన యాకయ్య, వెంకన్న

**శుభ తెలంగాణ :**తొర్రూరు గొర్రెల అంగడి లో వసతులు కల్పించడంలో తొర్రూర్ మున్సిపాలిటీ పూర్తిగా విఫలమైందని గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం జిల్లా నాయకులు కొమ్మనబోయిన యాకయ్య, బొమ్మరబోయిన వెంకన్నలు ఆవేదన వ్యక్తం చేశారు. తొర్రూర్ మండల కేంద్రంలో మంగళవారం గొర్రెల అంగడి (సంత)ను గొర్రెల మేకల పెంపకందారుల సంఘం రాష్ట్ర కమీటి పిలుపుమేరకు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలో అంగడి సర్వే పేరుతొ మహబూబాబాద్ జిల్లా తోరూర్ మండల కేంద్రంలోని గొర్రెల అంగడినీ మండల కమీటి ఆధ్వర్యంలో సర్వే చేయడం జరిగింది. అనంతరం జిల్లా నాయకులు యాకయ్య వెంకన్నలు మాట్లాడుతూ, మండల కేంద్రంలో ప్రతి మంగళవారం అంగడి లో లక్షల్లో గొర్రెల కొనుగోలు అమ్మకాలు ప్రతివారం గొర్రెల సంతలోనే రహదారుల పేరుతో సుమారు లక్ష రూపాయల వరకు డబ్బులు వసూలు అవుతాయి. ఉమ్మడివరంగల్ జిల్లాలోనే పశువుల అమ్మకాలు కొనుగోలు బాగా జరిగే అంగడిగా పేరుంది. కాని ఇక్కడి అంగడి ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా ఉన్నది జిల్లాలో ఏ అంగట్లో లేనంత రహదారి వసులు గొర్రెలు మేకలకు 250, పశువులు గేదెలకు 300 రూపాయలు వసూలు చేస్తున్నారు. రహదారి వసూలు చేసే దాని మీద ఉన్న శ్రద్ధ సౌకర్యాల మీద లేదని అంగడికి వచ్చిన రైతులు ఆరోపిస్తూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారని వారి సందర్భంగా అన్నారు.పశువులు గొర్రెలు మేకలు అమ్మకం. కొనుగోలు దారులకు. కనీసం తాగడానికి మంచి నీరు కూడా కల్పించడం లేదని, ఇక్కడ వర్షాలు వచ్చినప్పుడు. ఎండలు వచ్చినప్పుడు ఉండడానికి షెడ్స్ లేవు. మరుగుదొడ్ల సౌకర్యం లేదు, పశువులు నీళ్లు త్రాగడానికి నీటి తోట్లు ఉన్న అవి నిరూపియోగంగా ఉన్నాయి. అందరికి ఇబ్బందిగా ఉన్నటువంటి అంగడిని మున్సిపల్ శాఖ అధికారులు పట్టించుకున్న పరిస్థితి లేదు. ఇప్పటికైన మున్సిపల్ అధికారులు, పాలకవర్గం, ప్రజా ప్రతినిధులు స్పందించి వెంటనే అంగడిలోని సమస్యలు పరిష్కరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో చేను రామకృష్ణ, గజ్జి యాకయ్య, శ్రీను, వెంకన్న కొనుగోలు అమ్మకం దారులు పాల్గొన్నారు.





# మోడల్ స్కూల్ హాస్టల్లను ప్రారంభించాలి

ఏ మాత్రం విద్యా వ్యవస్థ మీద పట్టింపు లేని %ణజుా% ని తొలగించాలి

**ఎస్,ఎఫ్,ఐ జిల్లా అధ్యక్షుడు పట్ల మధు**



**శుభ తెలంగాణ** ని:లినూతన విద్యా సంవత్సరం ప్రారంభనై రెండు నెలలు గడుస్తున్న ఇప్పటి వరకు మోడల్ స్కూల్ హాస్టల్లను ప్రారంభించా లేదు అని తక్షణమే మోడల్ స్కూల్ హాస్టల్లను ప్రారంభించాలని ఎస్,ఎఫ్,ఐ జిల్లా అధ్యక్షుడు పట్ల మధు డిమాండ్ చేశారు.. ఈ సందర్భంగా ఎస్,ఎఫ్, ఐ తొర్రూర్ మండల కమిటీ ఆద్వర్యంలో గుర్తుర్ మోడల్ స్కూల్ హాస్టల్ ముందు ధర్నా నిర్వహించారు.. ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ.. మోడల్ స్కూల్ హాస్టల్లను ఇప్పటి వరకు ప్రాభించకపోవ వలన విద్యార్థినీలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అని అన్నారు.అలాగే చాలా మోడల్ స్కూల్ హాస్టల్లలో కరెంట్ సౌకర్యం లేదు అన్నారు..చాలా హస్టల్లులో వంట వాళ్లు లేక ప్రారంభించడం లేదు అన్నారు..ఈ జిల్లా లో ఉన్న ఏ ఒక్క హస్టలు ప్రారంబించక పోవడం ఈ జిల్లా విద్యా వ్యవస్థకే మాయని మచ్చ అని అన్నారు మోడల్ స్కూల్లకు ఇంచార్జుగా కస్తూరి భా ఎస్,ఓ లను నియమించడం వలన వాటి పర్యవేక్షణ కొరవడింది అన్నారు..చాలా భవనాలు షార్ట్ సర్క్యూట్ కి గురి అవుతున్నాయి అన్నారు.తక్షణమే మోడల్ స్కూల్ హాస్టల్లను ప్రారంభించి ,కనీస సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం ఎస్,ఎఫ్,ఐ మండల కార్యదర్శి అమీర్,నాయకులు ంంశావళి,వివేక్,సుదీర్,మహేష్,విద్యార్థినిలు పాల్గొన్నారు

# అన్ని రంగాల కార్మికులకు పెద్దపీట వేస్తున్న కేసీఆర్ సర్కార్.

● మున్సిపల్ చైర్మన్, ఆటో యూనియన్ గౌరవ అధ్యక్షులు మంగళపల్లి రామచంద్రయ్య.
● ఘనంగా ప్రపంచ ఆటో డ్రైవర్ల దినోత్సవం.



**శుభ తెలంగాణ :**రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు అన్ని రంగాల కార్మికులకు పెద్దపీట వేస్తున్నారని మున్సిపల్ చైర్మన్, తొర్రూరు ఆటో యూనియన్ గౌరవ అధ్యక్షులు మంగళపల్లి రామచంద్రయ్య అన్నారు. మంగళవారం ప్రపంచ ఆటో డ్రైవర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని తొర్రూరు డివిజన్ కేంద్రంలో రక్షణ లోకల్ ఆటో యూనియన్ అధ్యక్షుడు మంగళపల్లి (మేకల) యాకయ్య ఆధ్వర్యంలో గాంధీ సెంటర్ నుండి బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించిన అనంతరం కేక్ కట్ చేసి ఆటో డ్రైవర్ల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మంగళపల్లి రామచంద్రయ్య మాట్లాడుతూ ఎండైనా వానైనా లెక్కచేయకుండా ప్రయాణికులను గమ్యస్థానాలకు చేరుస్తున్న ఆటో డ్రైవర్ల సేవ వెలకట్టలేనిదని అన్నారు. అన్ని రంగాల కార్మికులకు చేయితనిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు అని.. ప్రత్యేకంగా ఎవరి కాళ్లపై వాళ్లు నిలబడేలా గతంలో ఆటోలు కొనుక్కోవడం కోసం కార్పొరేషన్ లోన్లు మంజూరు చేసి కెసిఆర్ ప్రభుత్వం ప్రోత్సహించిందని... ప్రస్తుతం దళితులకు దళిత బంధు, కులవృత్తిదారులకు ప్రత్యేక రుణాలు మంజూరు చేస్తూ ప్రోత్సహిస్తున్న ఏకైక ప్రభుత్వం కేసీఆర్ ప్రభుత్వమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కౌన్సిలర్లు గుగులోత్ శంకర్, కొలుపుల శంకర్, తొర్రూరు లోకల్ ఆటో యూనియన్ మాజీ అధ్యక్షులు మంగళపల్లి ప్రసాద్, సభ్యులు యాకూ నాయక్, పల్లె సోమయ్య, నాగరాజు, గారె యాకయ్య, చిలుక మల్లేష్, రాజు, బందు యాకయ్య, భానోతు శ్రీను, వెంకటేశ్వర్లు, పత్తేపురం శ్రీను, తదితరులు, తొర్రూరు మండల ఆటో యూనియన్ కార్యదర్శి కొండ యాకయ్య, తదితరులు పాల్గొన్నారు.

# టీచర్స్ క్లబ్ ఆధ్వర్యంలో అన్నదానం హర్షనీయం-రీజియన్ చైర్మన్ శారద మేడం

**శుభ తెలంగాణ :** టీచర్స్ క్లబ్ ఆధ్వర్యంలో అన్నదానం హర్షనీయమని రీజియన్ చైర్మన్ శారద అన్నారు జిల్లా గవర్నర్ ఎన్ వెంకటేశ్వరరావు గారి ఆదేశాల మేరకు నిత్య అన్నదాన కార్యక్రమంలో భాగంగా ఈరోజు హరిపిరాల క్రాస్ రోడ్ లో దినసరి కూలీలకు కార్మికులకు సుమారు 200 మందికి అన్నదానం చేయడం జరిగింది
ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన రీజియన్ చైర్మన్ శారద మేడం గారు మాట్లాడుతూ సేవే పరమావధిగా కొనసాగుతూ అన్నార్తులకు అవసర ఆర్తులకు అవసరమొచ్చిన సందర్భంలో టీచర్స్ క్లబ్ వారి యొక్క విశిష్టమైన సేవలు హర్షణీయమని కొనియాడారు
ఈ కార్యక్రమంలో చార్టర్ అధ్యక్షులు సూరం ఉపేందర్రెడ్డి క్లబ్ ప్రధాన కార్యదర్శి చింతల సురేష్ %హాజ×ఖీ% కోఆర్డినేటర్ రాయిపెల్లి యాకయ్య క్లబ్ ప్రతినిధులు ఇల్లందుల శ్రీనివాస్ తోట రమేష్ తదితరులు పాల్గొన్నారు

# ముఖ్యమంత్రి కేసీఆర్ ది గొప్ప మనస్సు..కార్మికుల పక్షపాతి ఆర్టీసీ ఉద్యోగులకు పెద్ద కానుక..

**శుభ తెలంగాణ :**ఎవరు ఊహించని విధంగా ఉద్యోగుల చిరకాల వాంఛ తీర్చిన కేసీఆర్‌కు ఆర్టీసీ ఉద్యోగుల పక్షాన ప్రత్యేక ధన్యవాదాలు..

43వేల 373 మంది కుటుంబాల్లో వెలుగులు నింపిన సీఎం కేసీఆర్ కి రుణపడి ఉంటాం..

బాణా సంచా కాల్చి, సీట్లు పంచి , ముఖ్యమంత్రి వర్యులు కేసీఆర్ చిత్రపట లి ప్రభుత్వ విప్ ఆరెకపూడి గాంధ ముఖ్యమంత్రి కేసీఆర్ నిన్న జరిగిన క్యాబినెట్ సమావేశంలో టీఎస్ ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తూ, 43 వేల 373 మంది ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తింపు చేస్తూ చరిత్రాత్మక నిర్ణయం తీసుకున్న శుభసందర్భంగా మంత్రివర్యులు ,బీఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మెరకు ఈ రోజు మియాపూర్ డివిజన్ పరిధిలోని మియాపూర్ బస్ డిపో- 1, బస్ డిపో - 2 లో కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ , మరియు ఆర్టీసీ ఉద్యోగుల సమక్షంలో ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి పాలభిషేకం చేసి,స్వీట్లు పంచి ,బాణాసంచా కాల్చి , హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి కేసీఆర్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియచేసిన ప్రభుత్వ విప్ ఆరెకపూడి గాంధీ. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ గాంధీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ కార్మిక పక్షపాతి అని , అసాధ్యాలు, సుసాధ్యాలు చేసే ఘనత కేసీఆర్ కే దక్కుతుంది అని,ఎవరు కలలో కూడా ఊహించని విధంగా చరిత్రాత్మక నిర్ణయాలు తీసుకుంటారు అని, సీఎం కేసీఆర్‌ది ఎంతో గొప్ప మనస్సని, ఎప్పట్నుంచి బాధల్లో, కష్టాల్లో ఉన్న ఆర్టీసీ ఉద్యోగులకు ఆయన గొప్ప వరం అందించి వారి కష్టాలన్నీ ఏకకాలంలో పోగొట్టారని ప్రభుత్వ విప్ గాంధీ తెలియచేసారు. గత కొంతకాలంలో ఆర్టీసీ కార్మికులు ఎంతో మనోవేదనకు గురవుతున్నారన్నారు. తెలంగాణ ఉద్యమంలో కీలక భూమిక పోషించిన వీరికి స్వరాష్ట్రంలో సముచిత స్థానం దక్కలేదని, ఏపీ రాష్ట్రంలో అక్కడ ఉద్యోగులు ఎంతో సంతోషంగా ఉన్నారనే భావన వారిలో ఉండేదని గుర్తు చేశారు. కేసీఆర్ ఏకంగా కార్పొరేషన్‌ను ప్రభుత్వంలో విలీనం చేయడంతో అందరి కోరిక నెరవేరిందని, ఇది ఎంతో పెద్ద మనస్సుతో ఆర్టీసీ ఉద్యోగులకు కేసీఆర్ ఇచ్చిన గొప్ప వరమని ఆయన అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 43వేల మంది కుటుంబాల్లో ఆయన వెలుగులు నింపారని, మేమంతా ఎప్పటికీ ఆయన చేసిన మేలును మరిచిపోమని, రుణపడి ఉంటామని ప్రభుత్వ విప్ గాంధీ ఆర్టీసీ ఉద్యోగుల పక్షాన ముఖ్యమంత్రి కేసీఆర్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఓ వైపు కార్పొరేషన్లను అమ్ముకుంటూ ఉద్యోగులను నడిబజార్లో పడేస్తుంటే.. కేసీఆర్ మాత్రం ఉద్యోగుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నారనడానికి ఇదే తాజా నిదర్శనమని, కార్పొరేషన్‌ను ప్రభుత్వంలో చేర్చుకోవడం చిన్న విషయమేమీ కాదని, ఈ నిర్ణయం దేశానికే ఆదర్శమన్నారు. ఇప్పుడు సీఎం కేసీఆర్ నిర్ణయంతో ఇక ఉద్యోగుల కష్టాలకు శాశ్వత పరిష్కారం దొరికిందని అన్నారు. ఈనిర్ణయాన్ని యావత్ రాష్ట్ర, దేశ ప్రజలు కూడా హర్షిస్తున్నారని అన్నారు. ఈ అసెంబ్లీ సెషన్లోనే ఈ బిల్లు పాస్ చేసి ఉద్యోగుల చిరకాల వాంఛ నెరవేర్చుతామని, వారి ఉద్యమ స్ఫూర్తికి కానుకగా దీన్ని అందిస్తామని ప్రభుత్వ విప్ గాంధీ తెలియచేసారు. ఈ సందర్భంగా ఆర్టీసీ కార్మికులు మాట్లాడుతూ కలలో కూడా ఊహించని విధంగా ఆర్టీసీ ని ప్రభుత్వంలో విలీనం చేస్తూ తీసుకున్న నిర్ణయం పట్ల ముఖ్యమంత్రి కేసీఆర్ కి జీవితాంతం ఋణాపడి ఉంటామని, మా జీవితాలలో వెలుగు నింపిన వారు అని, ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్ కి , ప్రభుత్వ విప్ ఆరెకపూడి గాంధీ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేస్తున్నాం అని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు, మాజీ కౌన్సిలర్లు, బీఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు, బీఆర్ ఎస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు,వార్డ్ మెంబర్లు,ఏరియా కమిటీ ప్రతినిధులు,ఉద్యమకారులు, పాత్రికేయ మిత్రులు, బీఆర్ఎస్ పార్టీ అనుబంధ సంఘాల ప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగినది.



## బాధిత కుటుంబాలకు అండగా ఉంటా

పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకురాలు ఝాన్సీ రెడ్డి



**శుభ తెలంగాణ :**బాధిత కుటుంబాలకు అన్ని విధాలుగా అండగా ఉంటానని పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకురాలు హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి అన్నారు. తొర్రూరు పట్టణానికి చెందిన రియల్టర్ బొమ్మర బోయిన రాజేందర్ యాదవ్ కుమారుడు రాకేష్ యాదవ్ ఇటీవల ప్రమాదవశాత్తు గాయపడి హైదరాబాదులోని అపోలో ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా సమాచారం తెలుసుకున్న ఝాన్సీ రాజేందర్ రెడ్డి మంగళవారం సందర్శించి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాలకుర్తి నియోజకవర్గంలోని ప్రజలకు ఏ ఆపద వచ్చినా అన్నివేళలా అందుబాటులో ఉండి ఆదుకుంటానని తెలిపారు. తాను నియోజకవర్గంలో అందుబాటులో లేనని చేస్తున్న ప్రచారం సరైంది కాదన్నారు. ఇప్పటినుంచి పూర్తి సమయం నియోజకవర్గానికి కేటాయిస్తానని తెలిపారు. కార్యకర్తలు ఎవరు అధైర్య పడవద్దని,బీఆర్ఎస్ పార్టీ చేసే దుష్ప్రచారాన్ని తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. ఆమె వెంట కాంగ్రెస్ నాయకుడు హనుమాండ్ల తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రాంపూర్(కలన్) ప్రాథమిక పాఠశాలలో స్కూల్ పిల్లలకు రాగిజావ పంపిణీ.



**శుభ తెలంగాణ :**కామారెడ్డి జిల్లా పిట్లం మండలం రాంపూర్ (కలన్) గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో మంగళవారం స్కూల్ పిల్లలకు తెలంగాణ ప్రభుత్వం అందజేసిన రాగిజావను స్కూల్ పిల్లలకు తాగించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మందడి నారాయణరెడ్డి మాట్లాడుతూ....ముఖ్యమంత్రి కెసిఆర్ గారి ఆధ్వర్యంలో అనేక సంక్షేమ పథకలు ప్రవేశ పెడుతూ..పాఠశాల విద్యార్థుల కోసం,ఉచిత పాఠ్య పుస్తకాలతో పాటు ఉచిత డ్రేస్సులను మరియు రాగిజావను స్కూల్ పిల్లలకు అందిస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు లచ్చిరాం,పాఠశాల చైర్మన్ సాకలి విట్టల్,పాఠశాల సిబ్బంది బసవయ్య,శ్వేత పాఠశాల విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

## శాంతి భద్రతలకు భంగం కలిగిస్తే ఉపేక్షించేది లేదు

- జిల్లా ఎస్పీ శ్రీనివాసరెడ్డి వెల్లడి



**శుభ తెలంగాణ :** పిట్లం మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ ను మంగళవారం కామారెడ్డి జిల్లా ఎస్పీ శ్రీనివాసరెడ్డి ఆకస్మికంగాతనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్లో రికార్డులను పరిశీలించారు అనంతరం ఆయన మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణ మా ధ్యేయమని, నేర నియంత్రణకు అన్ని చర్యలు చేపడుతున్నామని అన్నారు . పిట్లం మండలంలో ప్రతి గ్రామంలో సిసి కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని, ఒక సీసీ కెమెరా ఒక పోలీస్ కానిస్టేబుల్ తో సమానం అని నిఘా నేత్రాలు ఏర్పాటు చేసుకోవడంతో దొంగతనాలను నియంత్రించవచ్చని క్రైమ్ రేట్ ను తగ్గించుకోవచ్చని అన్నారు. , రోడ్డు ప్రమాదాల నివారణకై ప్రత్యేకమైన చర్యలు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. ముమురంగా వాహనాల తనిఖీలు చేపడు తున్నామని, మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై కఠిన చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. అనంతరం పోలీస్ స్టేషన్ లో మొక్కలన్ను నాటారు ఈ కార్యక్రమంలో బాన్సువాడ డిఎస్పి జగన్నాథరెడ్డి పిట్లం ఎస్ ఐ విజయ్ కొండ, బాన్సువాడ రూరల్ సిఐ మురళి ఏ ఎస్ ఐ లింబాద్రి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పైళ్ల సహకారంతో ఆర్థిక సహాయం అందజేత

**శుభ తెలంగాణ :**వలిగొండ మండల పరిధిలోని రెడ్లరేపాక గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ యూత్ నాయకులు జువ్వగాని మధు రెడ్లరేపాక నుండి భువనగిరి కి వెళ్తుండగా నాగిరెడ్డిపల్లి వద్ద బైక్ అదుపు తప్పి కింద పడిపోగా తీవ్ర గాయాలు కావడంతో స్థానికుల సహకారంతో భువనగిరి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్ళి మెరుగైన వైద్యం అందించారు. విషయం తెలుసుకున్న భువనగిరి శాసనసభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి బాదితున్ని పరామర్శించారు. అనంతరం మంగళవారం రోజున ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి సౌజన్యంతో బాధిత కుటుంబాలకు 10 వేల రూపాయలను బీఆర్ఎస్ నాయకులు మాజీ సర్పంచి మాద శంకర్ గౌడ్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు సిరికొండ జహంగీర్,జువ్వగాని సుమన్,జోర్కా సంజీవ, రాచురి గణేష్,మహ్మద్ వలి తదితరులు పాల్గొన్నారు

## నేను పొలిటికల్ లోకి రెడీ కిసాన్ పరివార్ అధ్యక్షుడు భూపాల్ నాయక్..



**శుభ తెలంగాణ :**డోర్నకల్ మండలంలో కిసాన్ పరివార్ వ్యవస్థాపక అధ్యక్షుడు నానావత్ భూపాల్ నాయక్ పర్యటన చేశారు భూపాల్ నాయక్ ఘన స్వాగతం పలికారు.. మున్నేరు ఒడ్డున శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి వేద పండితులతో ఆశీర్వాదం తీసుకొని గుడి ఆవరణంలో మొక్కలు నాటి ఆలయ అభివృద్ధి కోసం లక్ష రూపాయల విరాళం అందజేశారు.. అనంతరం డోర్నకల్ రైల్వే ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.. అనంతరం భూపాల్ నాయక్ మాట్లాడుతూ డోర్నకల్ నియోజకవర్గంలో 80 శాతం యువత ఉన్నారని యువతకు ఉద్యోగాలు కల్పించడమే నా లక్ష్యం అని..నా రాజకీయ ప్రస్థానం ఈ రోజు నుండి మొదలు పెడుతున్నానని.. నేను మాట ఇస్తే వెనకడుగు వేయనని పొలిటికల్ లోకి నేను రెడీ డోర్నకల్ నియోజకవర్గంలో ఉన్న సమస్యలను గుర్తించి అందరినీ కలుపుకొని ముందుకు వెళ్తానని తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు సుమిల్ జెన్, భూపాల్ నాయక్, మిత్రులు, నాయకులు, పెద్దలు ,యువత, ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## ఎర్రబెల్లి దయాకర్ రావు రాష్ట్ర పంచాయతీ రాజ్ &RWS శాఖ మంత్రి ఆదేశాల మేరకు



**శుభ తెలంగాణ :** పెద్దవంగర మండలం అవుతాపురం గ్రామనికి చెందిన మండల పార్టీ కార్యవర్గ సభ్యులు బెల్లంకొండ సోమనర్సయ్య గారి అత్త వేముల సోమక్క అనారోగ్యంతో బాధపడుతూ మంగళవారం ఉదయం మరణించినందున వారి పార్థివా దేహానికి నివాళ్ళు అర్పించి, తరవాత కుటుంబ సభ్యులను పరామర్శించిన మండల %దీ=ూ% పార్టీ అధ్యక్షులు ఈదురు ఐలయ్య మరియు మండల పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీరామ్ సంజయ్,%దీ=ూ% నాయకులు సలీడండి సుధాకర్, బొమ్మెరాబోయిన రాజు, గ్రామ పార్టీ అధ్యక్షులు కృష్ణమూర్తి, మాజీ ఎంపీపీ శంకర్ రావు,గ్రామ పార్టీ కార్యదర్శి చిలుకమార్తి సత్తయ్య,మాజీ గ్రామ పార్టీ అధ్యక్షులు కొమురయ్య,గద్దల ఎల్లయ్య, చిలుక యకసోములు తదితరులు పాల్గొన్నారు..

## గిరిజన గ్రామపంచాయతీల సమగ్ర అభివృద్దే లక్ష్యంగా మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

పనిచేస్తున్నారని మండల BRS పార్టీ అధ్యక్షులు ఈదురు ఐలయ్య పెద్దవంగర అన్నారు.



**శుభ తెలంగాణ :**పెద్దవంగర మండలం %వాదీ% తండా గ్రామంలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సహకారంతో %జు+ూ% నిధుల నుండి 40లక్షల రూపాయలతో %జజ% రోడ్డు పనులకు స్థానిక సర్పంచ్ జాటోత్ తార మరియు మండల రైతు కోఆర్డినేటర్ పాకనాటి సోమరెడ్డి గారితో కలిసి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించడం జరిగిందనీ తెలిపారు. తరువాత మాట్లాడుతూ మంత్రి మండలంలోని తండాల గ్రామ పంచాయతీలకు మౌళిక వసతులు కల్పిచాడమే కాకుండా,ప్రతి తండాకు %ఎఎ% రోడ్డు, సైడ్ డ్రైన్స్,లింక్ %దీ% రోడ్డు పనులు శరవేగంగా జరుగుతున్నాయని అన్నారు. అదేవిధంగా తండాకు చెందిన స్థానిక %దీ=ూ% తండా పార్టీ అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ గారి భార్య గత కొద్ది రోజుల కిత్రం పాము కాటుకు గురై, విశ్రాంతి తీసుకుంటున్న ఆమెను పరామర్శించి,ఆరోగ్య పరిస్థితిని అడిగి త్వరగా కోలుకోవాలని ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో నాయకులు మెట్టు నాగేశ్వర్, చిన్నావంగరా గ్రామ రైతు కోఆర్డినేటర్ పాకనాటి ఉపేందర్ రెడ్డి,ఉపసర్పంచ్ జాటోత్ కాంద్య,మండల రైతు సమన్వయ సమితి సభ్యులు%ు%చిన్నావంగరా గ్రామ పార్టీ అధ్యక్షులు కొండపల్లి విజయపాల్ రెడ్డి,జూనియర్ పంచాయతీ కార్యదర్శి గుగులోత్ రవి, %దీ=ూ% నాయకులు జాటోత్ పులసింగ్,వార్డు సభ్యులు జాటోత్ బాలు తదితరులు పాల్గొన్నారు..

## కాంగ్రెస్ హయాంలోనే అభివృద్ధి : త్రిష దామోదర్



**శుభ తెలంగాణ :**బిఆర్ఎస్ పాలనలో ఆందోల్ నియోజకవర్గం అభివృద్ధిలో వెనకబడిపోయిందని కాంగ్రెస్ నాయకురాలు మాజీ ఉప ముఖ్యమంత్రి దామోదర్ రాజనర్సింహ కూతురు త్రిష దామోదర్ విమర్శించారు. పల్లె పల్లెకు మీ ఇంటి ఆడబిడ్డ కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండల పరిధిలోని ముద్దాయి పేట గ్రామంలో ఆమె పర్యటించారు. ఉదయాన్నే గ్రామానికి విచ్చేసిన ఆమె గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలను పలకరించారు. గ్రామంలోని ప్రజలు ఆమెను ఆప్యాయంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆమె వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలలో ఎక్కువమంది రుణమాఫీ కాక ఇబ్బంది పడుతున్నామని ఆమెకు వివరించారు. పెరుగుతున్న నిత్యవసర సరుకులు మరియు ఎరువుల ధరలతో జీవించడం ఇబ్బందికరంగా మారిందని తమ ఆవేదనను వెలిబుచ్చారు. త్రిష దామోదర్ మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని అప్పుడు ఏకకాలంలో రైతులకు రుణమాఫీ జరుగుతుందని ఆమె హామీ ఇచ్చారు. అంతేకాకుండా కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో ఇస్తున్నట్లుగానే ఇక్కడ కూడా 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్ అందిస్తామని హామీ ఇచ్చారు. ఆందోల్ నియోజకవర్గం లో రోడ్లు, సబ్ స్టేషన్లు, పాఠశాలలు వంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలు దామోదర్ రాజనర్సింహ హయాంలోనే జరిగినట్లు గుర్తు చేశారు. కానీ ప్రస్తుతం నియోజకవర్గంలో కొత్తగా ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు కనిపించడం లేదని విమర్శించారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి అత్యధిక మెజార్టీతో దామోదర రాజనర్సింహను గెలిపించాలని ఆమె కోరారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు దుర్గారెడ్డి, ముద్దాయి పేట మాజీ సర్పంచ్ కమల్ రెడ్డి, మండల సీనియర్ నాయకులు రామచంద్ర రెడ్డి,లక్ష్మారెడ్డి,వెంకట్ రెడ్డి,గోవర్ధన్,అంజయ్య, బొయిని శ్రీనివాస్, పాషాపటేల్,సర్దార్ పటేల్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఉదయ్ కుమార్,ఎన్ఎస్యుఐ మండల అధ్యక్షులు ఇమ్రాన్,అన్వర్, మాణిక్యం,సాజిద్,మహేష్ గౌడ్, అమీర్,హస్సైన్, ప్రేమ్ చంద్,రాజు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

Edited, Printed, Published & Owned by Sri N.C. Shekar.Corporate Office : Rama Krishna Publications, D. No: 8-3-319/8,Flat No:304 Prasanthiram Towers, Ameerpet, Hyderabad, Telangana- 35, India.RNI-TELTEL/2017/72695,Editor :N.C.Shekar.Cell :7799911110.Email:subhatelangana@gmail. com